**గౌరవనీయ శ్రీ న్యాయమూర్తి ఎ. శంకర్ నారాయణ**

**క్రిమినల్ పిటిషన్ నెంబర్లు.2831 మరియు 2837/2017**

**ఉమ్మడి ఉత్తర్వు:**

ప్రస్తుత క్రిమినల్ పిటిషన్లు , 1973, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ , సెక్షన్ 482 ( క్లుప్తంగా 'కోడ్) క్రింద, కర్నూలు జిల్లా , నంది కొట్కూరు , మొదటి తరగతి జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ యొక్క సి.సి.నెంబరు.144/2016 మరియు సి .సి.నెంబరు.308/2016 నందలి ఉత్తర్వుల రద్దును కోరుతూ దాఖలు చేయబడినవి.

2. నిందితులుగా నేరము మోపబడిన పిటిషనర్లను పైన పేర్కొన్న కేలండర్ కేసులలో చూపిన క్రమములో వున్నది .ఐ.పి.సి. నందలి సెక్షన్ 420 మరియు నిత్యవసర వస్తువులు చట్టము , 1955 నందలి సెక్షన్లు7(1) క్రింద (క్లుప్తంగా చట్టము) శిక్షింపదగు నేరములు చేసినట్లు ఆరోపించబడినారు.

3. క్రిమినల్ పిటిషను నెంబరు. 2831/2017లోని పిటిషనరు గౌరవ న్యాయవాది శ్రీ షేకనూర్ అహ్మద్ మరియు క్రిమినల్ పిటిషన్ నెంబరు.2837/2017లో పిటిషనరు గౌరవ న్యాయవాది శ్రీ.వి. హెచ్.ఆర్.ఆర్. స్వామిలు ఆలకించబడినారు.

4. భారత ఆహార సంస్థ గిడ్డంగుల నుండి , కార్డు కలిగియున్న లభిదారులకు ఉద్దేశించబడిన ఆహార ధాన్యముల **చేరుటలో ఎప్పుడు అంతరాయము ఉండునో , అధినియంత్రణ ఉత్తర్వు ,**[1] 2008లోని క్లాజు 17(ఎ) నందలి పేరాలు 10 మరియు 11లు,మరియు ఎ .పి.రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థ (నియంత్రణ) 2008, లోని క్లాజు 17(ఎ) ల వైపు లాగబడునని , ఈ న్యాయస్థానము యొక్క ద్విసభ్య ధర్మాశనము మైమూనా భేగం మరియు స్టేట్ ఆఫ్ తెలంగాణ 1లోవ్యాఖ్యానించెనని అందువలన ఉత్తర్వులను రద్దు చేయవలెనని పిటిషనరు యొక్క గౌరవ న్యాయవాది పేర్కొనెను.

5. మైమూనా బేగం (పైన పేర్కొన్న)లోని పేరాలు 10 మరియు **11లలో పరిశీలనలు:**

> "10. నియంత్రణ ఉత్తర్వులోని క్లాజు 17 (ఎ) ఒక్కటే, గౌరవ ప్రభుత్వ న్యాయవాది
>
> " 17(ఎ) *సరఫరా క్రమములో అంతరాయము :- ఉద్దేశించబడిన, లబ్ధిదారునికి,* షెడ్యూల్ వినియోగ వస్తువులు చేరుటలో ప్రజా పంపిణీ వ్యవస్థ లేక ఇతర పథకముల క్రింద , షెడ్యూలు సరుకు యొక్క సజావైన సరఫరాను ఏచౌక ధరల వ్యాపారి లేక కార్డు కల్గినవారు , లేక ఏ ఇతర వ్యక్తి గానీ భారత ఆహార సంస్థ గిడ్డంగి నుండి చౌక ధరల దుకాణము వరకు, ఏ స్థాయిలోను అడ్డుకొనుట లేక కలుగజేసుకొనుట అనుమతించబడదు.
> అటువంటి సరఫరాను అడ్డుకొనుట లేక కలుగచేసుకొనుటను ప్రేరేపించుటగా వ్యవహరించబడును . మరియు ఈ ఉత్తర్వును అతిక్రమించినట్లుగా పరిగణింపబడును , తద్వారా 1955, అత్యవసర వస్తువుల చట్టము సెక్షన్ – 8 క్రింది నేరము చేసినట్లగును.

---

[1] 2016 (2) ALD (Crl.) 684

11. ఉద్దేశించబడిన లబ్ధిదారునికి , షెడ్యూలు వినియోగ వస్తువులు చేరు వరకు, ఒక చౌక ధరల దుకాణదారుడు లేక కార్డు కలవారు లేక ఏ వ్యక్తీ, ప్రజా పంపిణీ వ్యవస్థ లేక ఇతర ప్రభుత్వ పథకముల క్రింద షెడ్యూలో వినియోగ వస్తువులు సజావు పంపిణీ లో , భారత ప్రభుత్వ ఆహార సంస్థ గిడ్డంగి స్థాయి నుండి , చౌక ధరల దుకాణ కేంద్ర స్థాయి చేరుటలో అవరోధము లేక కలుగ చేసుకొనుటకు , గానీ, పాల్పడితే పైన మళ్లీ చెప్పబడిన క్లాజు వర్తించును .ఈ నిబంధన యొక్క అసందిగ్ధమైన సాధారణ భాషలో , కార్డు కలిగిన వారైన చివరి లబ్ధిదారునకు ఆహార ధాన్యములు, ఎఫ్.సి.ఐ. గిడ్డంగి స్థాయి నుండి చేరుటలో , అవరోధము యున్నట్లయితే, అది నిబంధనకు లోబడునునది స్పష్టమౌతున్నది.2008,నియంత్రణ ఉత్తర్వు క్రిందికి వచ్చు ఏ వినియోగ సరకుకు సంబంధించూ ఏ కార్యక్రమములను కార్డు కలిగిన వ్యక్తులకు చేరియున్నప్పుడు నిబంధన గ్రహించదు .ఎఫ్.సి.ఐ. గిడ్డంగి కేంద్రాలు నుండి ఉద్దేశించబడిన లబ్ధిదారునికి చేరువరకు , నిర్బంధ ఉత్తర్వులో గాని లేక ఎవరైనా నిర్బంధించబడిన వ్యక్తి గాని, షెడ్యూల్ వినియోగ సరుకు యొక్క సజావైన నిర్వహణలో అవరోధము కలిగించుచున్నట్లు నిర్బంధ ఉత్తర్వులోని కారణములలో ఎటువంటి సూచన లేదు.దానికి విరుద్ధముగా, కార్డు కల్గియున్న వ్యక్తుల నుండి వారు పి.డి.ఎస్. బియ్యము కొనుగోలు చేస్తున్నారని , నిర్బంధితులపై మొత్తము ఆరోపణ. అందువలన, నిర్బంధితుల ఈ కార్యకాలపము నియంత్రణ ఉత్తర్వు, 2008లోని క్లాజు 17(ఎ) కి మొత్తముగా సంబంధించదు.1995 చట్టము గాని లేక 2008 నియంత్రణ చట్టము క్రింద గాని అటువంటి కార్యకలాపములపై ఎటువంటి నిషేధము లేనపుడు, ప్రభుత్వ పంపిణీ వ్యవస్థకు నిర్దేశించిన బియ్యము ప్రభుత్వ పంపిణీ మరియు నిరంత్రణలను పాలించు , నిర్వవాదముగా ఏకైక ఉత్తర్వు,నిర్బంధితులను ఏ నేరము చేసినట్లుగా ఆరోపించరాదు . 1995 చట్టము, సెక్షన్ –3 క్రింది కూర్చబడిన నియంత్రణ ఉత్తర్వులేక ఏ ఇతర నిబంధనలు గాని ,నిర్బంధితుడు ఉల్లంఘించినట్లుగా ప్రతివాదులు చూపుటలో విఫలమైన ందుకు, వలన, నిర్బంధితుని పై ఆరోపించబడిన కార్యకలాపాలు , ఎటువంటి శిక్షింపదగు చర్యను భాధ్యులు కాజాలరు .ఒకసారి వారి కార్య కలాపములు , చట్టము క్రింద

నేరముగా లేనప్పుడు, 1980, చట్టము క్రింద నిబంధనలపై వారి నివారణ నిర్బంధము నిలువ జాలదు."

6. 1980, బ్లాక్ మార్కెటింగ్ నిరోధక మరియు అత్యవసర వినియోగ వస్తువుల సరఫరా నిర్వహణ చట్టము నందలి నిబంధనల క్రింద జారీయైన నిర్బంధ ఉత్తర్వులపై విచారణ సందర్భములో పై పేర్కొన్న తీర్పు జారీ చేయబడినది.

7. మరోవైపు , క్రిమినల్ పిటిషన్ నెంబరులు . 14959, 14988, మరియు 15260/2016లో తేది.09-11-2016లో ఈ కోర్టు యొక్క గౌరవ ఏక సభ్య ధర్మాసనము జారీ చేసిన ఉమ్మడి ఉత్తర్వుపై, గౌరవ సహాయ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆధారపడెను.

<u>క్రిమినల్ పిటిషన్ నెంబరు.2831/2017లోని వాస్తవములు</u>

8. ఇందు పిటిషనరు నందికొట్కూర్ పట్టణం లోని సాయి బాబాపేట , నివాసి యనియు , ఒక్కొక్క సంచిలో 50 కిలోలు కల్గిన తొమ్మిది పి .డి.ఎస్ బియ్యము బస్తాలు , వాటిని చీకటి బజారులో లాభము కొరకు , రావణాకు సిద్ధముగా కర్నూలులోని తన ఇంటి ముందు , పంచాయితీదారుల హాజరీలో 9 పి.డి.ఎస్. బియ్యము బస్తాలు స్వాధీనము చేసుకొనబడివని వాస్తవములు చూపును . 1955, నిత్యవసర వస్తువులను చట్టము సెక్షన్ 7 (1) మరియు ఐ .పి.సి. సెక్షన్ 420 లోబడిన నేరముపై పంచనామా ఆధారముగా క్రైమ్ .నెం. 32/2016 గా కేసు నమోదైనది , మరియు ఆ

నేరముపై నిర్బంధించబడి మరియు బెయిలుపై విడుదల చేయబడినాడు .దర్యాప్తు తరువాత ,దర్యాప్తు అధికారి నేరారోపణ పత్రము వేసినారు.

క్రిమినల్ పిటిషన్ నెం.2837/2017లోని వాస్తవములు :-

9. ప్రస్తుత పిటిషనరు, నందికొట్కూర్, పట్టణంలోని సాయిబాబా పేట నివాసి అని, ఒక్కొక్క దానిలో 50 కిలోలున్న 15 పి .డి.ఎస్. బియ్యం బస్తాలు , లాభం కొరకు ,బ్లాక్ మార్కెట్లో విక్రయించడానికి కర్నూలులోని తన ఇంటి ముందు రవాణా చేయుటకు సిద్ధముగా ఉండగా , పంచాయతిదార్ల సమక్షములో 15 పి.డి.ఎస్. బియ్యం బస్తాలు స్వాధీనము చేసుకొనబడినవి . పంచనామా ఆధారముగా, క్రైమ్ నెం. 103/2016, ఐ.పి.సి. సెక్షన్ 420 మరియు 1955 నిత్యవసర వస్తువులు చట్టము సెక్షన్ 7(1) క్రింద నేరములపై ఒక కేసు నమోదు చేయబడినది . ఆయన పైన పేర్కొన్న నేరముపై అరెస్టు చేయబడినాడు మరియు బెయిలుపై విడుదలైనాడు . దర్యాప్తు తదుపరి , దర్యాప్తు అధికారి నేరారోపణ పత్రము వేసెను.

10. పిటిషనరు గౌరవ న్యాయవాది ఇటువంటి ఒకే కారణములను వివాద పర్చెను.

11. మొదటిది, జారిమానాలతో వ్యవరించు , చట్టములోని సెక్షన్ 7 క్రింద కేసు నమోదు చేయుటకు, చట్టములోని సెక్షన్-3, క్రింది జారీయైన ఏ నియంత్రణ ఉత్తర్వు ఉల్లంఘించెనో దాఖలైన

చార్జిషీటులో పేర్కొన్నలేదు . మరియు నియంత్రణ ఉత్తర్వు నిర్ధిష్ట పరచుటలో వైఫల్యం లేనందున , చర్యలు కొట్టివేయుటకు అర్హమైనది.

12. రెండవది, పైన సూచింపబడిన డబ్ల్యు.పి.నెం.784/2016 మరియు అనేక ఇతర కేసులలోని తీర్పు దృష్ట్యా ఉల్లంఘన కనుపించుట లేదు మరియు అందువలన చట్టములోని సెక్షన్ –7 క్రింద భాధ్యులను చేయు ఎటువంటి నేరమును ఈ రెండు క్రిమినల్ పిటిషన్లలోని పిటిషనర్లు చేయలేదు మరియు, తత్ఫలితముగా ఐ.పి.సి. సెక్షన్ 420 క్రింద శిక్షింపదగిన నేరము నిలువ జాలదు.

13. రెండు క్రిమినల్ పిటిషన్లలోను , పంచనామా క్రింద స్వాధీన పర్చుకున్న పి .డి.ఎస్. బియ్యము, వివాదములో లేదు. క్రిమినల్ పిటిషన్లోని స్వాధీన పంచనామాలలో, పేర్కొన్న పరిమాణాలు మాత్రమే భిన్నంగా ఉంటాయి.

14. ఈ కోర్టు , గౌరవ న్యాయమూర్తి క్రిమినల్ పిటిషన్లు నెంబరు .14959, 14988 & 15260/2016లో తేది .09-11-2016లో పిటిషనరు యొక్క గౌరవ న్యాయవాది ఆధారపడిన మైమూనా బేగం (పైన పేర్కొన్న)లోని నిర్ణయమును సూచించెను , మరియు **ఈ విధంగా** అభిప్రాయ పడెను.

> "పిటిషనరు భర్త యొక్క నిర్బంధము ఖాయపర్చూచూ తేది .11-05-2016, జి.ఒ.ఆర్.టి. నెంబరు.1024 ను న్యాయ విరుద్ధమైనది , నిరంకుశమైనదని ప్రకటించవలెనని కోరుతూ , పిటిషనరు భర్తను హాజరు పర్చి , నిర్బంధమునకు

కారణములు తెలుపవలెనని కోరుతూ డబ్ల్యు .పి.నెం.7811/2016 మరియు తదితర కేసులను పరిష్కరించుటలో , ఈ కోర్టు యొక్క ద్విసభ్య ధర్మాసనము , నియంత్రణ ఉత్తర్వు యొక్క ఉల్లంఘన లేని సందర్భములో , పి.డి.ఎస్. బియ్యం యొక్క అమ్మకము నేరము కాదని స్థాపిత న్యాయ సూత్రము , ఈ కోర్టు ముందున్ని ఫిర్యాదులను సవాలు చేయుటకు ముఖ్య కారణము.

పై తీర్పులోని వాస్తవములలో కార్డు కలవానికి, సరస ధరల దుకాణా దారుడు, సరఫరా తదుపరి, కార్డు కలవారి నుండి పి.డి.ఎస్. బియ్యం ఖరీదు చేసి నిందితుడు పి.డి.ఎస్. బియ్యం అమ్ముచున్నాడు. అందువలన, సరస ధరల దుకాణా గిడ్డంగి నుండి , నిర్దేశిత లబ్ధిదారుడైన కార్డు కలవారికి చేరు వరకు పరిమితిమైనందున, ఏ.పి. రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థ (నియంత్రణ) ఉత్తర్వు యొక్క క్లాజ్ 17 (ఎ) లో ఆలోచించబడినట్లు ,సరఫరా క్రమంలో ఏ అంతరాయము లేదనునది స్పష్టమైనది .అందువలన, ఎ.పి. రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థ (నియంత్రణ) ఉత్తర్వులో క్లాజు 17 (ఎ) క్రింది సరఫరా , క్రమములో, లబ్ధిదారుని నుండి గాని లేక కార్డు కల్గిన వారి నుండి గాని పి .డి.ఎస్. బియ్యం కొనుగోలు అంతరాయముగా చెల్లదు. పిటిషనరు పి.డి.ఎస్. బియ్యంను రీసైక్లింగ్ చేసి రవాణా చేయుచున్నాడు అనునది ప్రస్తుత కేసులోనివాస్తవము . అందువలన దానిని ప్రజా పంపిణీ వ్యవస్థకు భంగము కల్గించుటగా పేర్కొనవచ్చును . పిటిషనరు, కార్డు కలవారి నుండి లేక లబ్ధిదారుల నుండి బియ్యం కొనినాడనునది మరియు వాటిని ఆ తరువాత రవాణా చేయుచున్నాడనునది, వాస్తవ ఫిర్యాది యొక్క కేసు కాదు . అందువలన డబ్ల్యు .పి.నెంబరు.7811/2016 మొదలగు కేసులలో నిర్ధారించిన సిద్ధాంతము , అన్వయింపజలాదు ,మరియు డబ్ల్యు.పి.నెంబరు.7811/2016 మరియు కేసులలో ఈ కోర్టు , ద్విసభ్య ధర్మాశనము నిర్ధారించిన సిద్ధాంతముల యొక్క బలిమి పై , ఆరంభములో ప్రస్తుత చర్యలను రద్దు చేయజాలము.”

మరియు చర్యలను రద్దు చేయుట తిరస్కరించబడినది ఆరంభములో ఐనప్పట్టికి , సంబంధిత పిటిషనర్లు తొలి సమాచార నివేదిక రద్దు కోరబడినప్పటికే , ప్రస్తుత పిటిషన్లలో , అదే క్లాజు 17(ఎ) ప్రస్తుత పిటిషన్లలో కూడా వాడుకలోని వచ్చును.

15. పైన పేర్కొన్న, గౌరవ న్యాయమూర్తి తీర్పును అనుసరించుట తప్ప నాకు ఏ ఆసక్తి లేదు.

16. అందులన, ఈ రెండు క్రిమినల్ పిటిషన్లలో , పిటిషనర్ల గౌరవ న్యాయవాది రెండవసారి వాదనలో,ప్రస్తుత పిటిషనర్లు కోరిన ఉపశమనము ఒప్పుకొనుటకు విశిష్టత లేదు.

17. పిటిషనర్లు ఉల్లంఘించినట్టు చెప్పబడుతున్న ఉత్తర్వు గురించి నిర్థిష్టముగా పేర్కొనబడలేదని, తొలి వాదనకు వచ్చినయిట్లతే , పైన పేర్కొన్న మూడు క్రిమినల్ పిటిషన్లలోను , గౌరవ న్యాయమూర్తి సమక్షములో ఇదే వాదన చేయబడినది . అందలి, పిటిషనర్ల గౌరవ న్యాయవాది లేవనెత్తిన ప్రశ్నకు సమాధానమిస్తూ, గౌరవ న్యాయమూర్తి ఈ క్రింది విధంగా పరిశీలించెను :-

> "నిత్యవసర వస్తువుల చట్టముకు లోబడి అమలులో ఉన్న ఒక నియంత్రణ ఉత్తర్వును పిటిషనరు ఉల్లఘించినట్లు ఆరోపించబడినప్పుడు , దానిని అనుసరించవలెనని, అట్లు, నిర్థిష్ట నియంత్రణ ఉత్తర్వును అనుసరించుటలో విఫలమైనచో, అది నేరమని , గౌరవ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఆంధ్రపదేశ్) అంతిమంగా ప్రతివాదన చేసి, తన ప్రతివాదనకు ఆధారముగా, "స్టేట్ బ్యాంక్ ఆఫ్ బిహార్ మరియు గులాబ్ చంద్ ప్రసాద్ (ఏ.ఐ.ఆర్.1982.ఎస్.సి. 58)". సుప్రీం కోర్టు తీర్పుపై విశ్వాస ముంచెను ",ఇందులో అప్పట్లో అమలులో ఉన్న సంబంధిత ఉత్తర్వులను సోడా యాష్ ను అనుసరించుట నిందితుడు ఉల్లంఘించినాడు,మరియు దుకాణాదారుడు, ఉత్తర్వు క్లాజు 3 మరియు 4 లను ఉల్లంఘించెను. **నిందితుడు ఉత్తర్వులను రద్దు చేయుటకు కోర్టును ఆశ్రయించినప్పుడు, హైకోర్టు ఫిర్యాదును** రద్దు చెసెను , కానీ విషయం సుప్రీం కోర్టుకు వెళ్లెను అమలులో ఉన్న ఉత్తర్వు యొక్క ఉనికిని ఉపేక్షించుట ,మరియు ఏ ఉత్తర్వు ఉనికిలో లేనట్లుగా ప్రొసీడింగులను పరిష్కరించుట వివేకవంతమైనది కాదని, మరి సుప్రీం కోర్టు తీవ్ర విమర్శ చెసెను మరియు , ఫిర్యాదును రద్దు చేసిన హైకోర్టు ఉత్తర్వును కొట్టివేసేను.

ప్రస్తుత కేసులో, ఎపి. రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థ (నియంత్రణ) ఉత్తర్వు మరియు తెలంగాణ రాష్ట్ర ప్రజా పంపిణీ పంపిణీ వ్యవస్థ (నియంత్రణ) ఉత్తర్వు యొక్క ఉల్లంఘన గురించి ఎఫ్ఐఆర్లో ఎటువంటి ప్రస్తావన లేదు . కానీ ప్రస్తుత ఫిర్యాది యొక్క ఫిర్యాదులలో చేసిన ఆరోపణల యొక్క ముఖ విలువ , పై అత్యవసర వస్తువులు చట్టము, మరియు ఎపి.రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థ (నియంత్రణ) ఉత్తర్వు మరియు తెలంగాణ రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థ (నియంత్రణ) ఉత్తర్వుల క్రింద శిక్షింపదగు నేరముగా కల్గియుండును.

ప్రస్తుత కేసులలో, ఏ ప్రత్యేకమైన నియంత్రణ ఉత్తర్వు యొక్క ఉల్లంఘన గురించి ఏ ప్రస్థావన , లేదని, పిటిషనరు యొక్క , ప్రస్తుత కేసులో , ప్రతివాదన, కానీ, ఎఫ్.ఐ.ఆర్.లో చేయబడిన నిందారోపణలు, దాని ముఖవిలువ పై నేరముగా ఉండగా, ఉత్తర్వులను రద్దు చేయుటకు సరిపోవు. ”

18. అందుచేత, క్లాజు 17(ఎ), తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థ (నియంత్రణ) ఉత్తర్వు, 2008, ల యొక్క శాసనోఉల్లంఘనగా, ఇందలి పిటిషనర్ల పి.డి.ఎస్. బియ్యం రవాణా, ప్రజా పంపిణీ వ్యవస్థను భంగము కలుగుటే అని పేర్కొను అగ్యతము లేదు , ఇందలి పిటిషనర్లు, ప్రజా పంపిణీ వ్యవస్థ నుండి , పి.డి.ఎస్. బియ్యం దారి మళ్లించి , వాటిని అమ్ముటకు రవాణా చేయుట వలన , పథకము క్రింద నిజమైన పేద లబ్ధిదారులకు చెందకుండా చేసినారు.పిటిషనర్ల గౌరవ న్యాయవాది వాదనలకు సమాధానమిచ్చుటకు,ఎక్కువగా ఏమీ అవసరము లేదు మరియు పిటిషనర్ల పై చర్యలు తీసునుట, చట్టము ఉల్లంఘనగా ఉండదు.

19. ప్రస్తుత క్రిమినల్ పిటిషన్లు, అందువలన కొట్టి వేయబడినవి.

పైన పేర్కొన్న పరిశీలనల వలన ప్రభావితం కాకుండా , తన సమక్షములోని , సి.సి.నెంబరు.144/2016 మరియు సి .సి.నెంబరు. 308/2016 లను, పరిష్కరించవాల్సిందిగా, కర్నూలు జిల్లా, నంది కొట్కూర్, గౌరవ మొదటి తరగతి జ్యుడీషియల్ మేజిస్ట్రేట్, ఆదేశింపబడినారు.

ఈ క్రమంలో , రెండు క్రిమినల్ పిటిషన్లలో పెండింగ్ లో పిటిషన్లు ఏమైనా ఉన్నట్లయితే అవి ముగించబడినవి.

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _

ఏ. శంకర్ నారాయణ, న్యాయమూర్తి

తేదీ: 05.06.2017